క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలోని 11కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాలలో ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని దారుషాపాకాలనీ, భారత్‌గ్యాస్ ఏరియా, శంసునగర్, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు, అందుకు కాలనీల వాసులు సహకరించాలని ఆయన కోరారు.

చిన్నారులకు గుండె వైద్యశిబిరం



చిన్నారికి గుండె పరీక్షలు చేస్తున్న వైద్యులు

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం వైద్య ఆరోగ్యశాఖ కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత గుండె వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 165మంది చిన్నారులకు వైద్యపరీక్ష నిర్వహించారు. ఈసీజీ, టుడీ ఈకో పరీక్షలు నిర్వహించి 43మంది చిన్నారులకు చికిత్సలు నిర్వహించాలని వైద్యులు నిర్ధారించారు. అందులో 20మంది చిన్నారులకు అత్యవసరంగా ఆపరేషన్లు నిర్వహించాలని రిఫర్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, కామినేని ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కట్టంగూర్ : నియోజకవర్గంలోని ధర్మారెడ్డిపల్లి కాల్వకు రూ.123.98కోట్లు, పిల్లాయిపల్లి కాల్వకు రూ.86.22కోట్ల నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులుయాదవ్, ముక్కాముల శేఖర్, అల్గాస్ మహేష్, మధుసూదన్ రెడ్డి, కత్తుల శంకర్, వేముల సత్యనారాయణ, పరమేష్, గంజి సాయి, యాకాల మహేష్, ఇంద్రారెడ్డి, వినోద్, నరేష్ తదితరులు ఉన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలి

నార్కట్‌పల్లి : ప్రతి గ్రామంలో మూఢ నమ్మకాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామంలో ఇటీవల మంత్రాల నెపంతో దాడి జరిగిన బిక్కంటి పుల్లమ్మ కుటుంబాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి వివరాలు సేకరించారు. అనంతరం మూఢనమ్మకాలపై ప్రతిగ్రామంలో అవగాహన కల్పించాలని కోరుతూ ఎస్ఐ క్రాంతికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింతమల్ల గురువయ్య, ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, కాశీరాం, వెంకటరమణ ఉన్నారు.

ఆక్రమణల తొలగింపు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని రోడ్ల వెంట దుకాణాల ముందు రేకులు వేయడం, పెద్ద పెద్ద డబ్బాలు, అనుమతి లేకుండా వెలిసిన పోలీస్ అంబరిల్లాలను శనివారం మున్సిపల్ అధికారులు జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ మాట్లాడుతూ.. వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు రేకులు, పాకలు వేయడం, డేరాలు కట్టడం లాంటివి ఏర్పాటు చేసుకోవడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అనుమతి లేకుండా పోలీస్ అంబరిల్లాలు ఏర్పాటు చేయొద్దన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ గడ్డం శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఉన్నారు.

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

మునుగోడు : అంబేద్కర్ పట్ల అవమానంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు వరికుప్పల ముత్యాలు కోరారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, రైతు సంఘం, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాసరాని శ్రీను, చిక్కుల నర్సింహ, వేముల లింగస్వామి, వంటిపాక అయోధ్య, మహేందర్, అలివేలు, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

చిట్యాల : అంబేద్కర్‌పై హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో శనివారం ఐక్య కార్యాచరణ ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్యార శేఖర్, పోకల దేవదాసు, జిట్ట నగేష్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, గాదే ఎల్లేష్, అచ్చాలు, అశోక్, నగేష్, వెంకన్న ఉన్నారు.

గణితంతో బంగారు భవిష్యత్తు

రామగిరి(నల్లగొండ) : గణితంతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మహాత్మాగాంధీ యూనివర్సిటీ మ్యాథ్స్ ఇన్‌చార్జ్ పసుపుల మద్దిలేటి అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గణితాన్ని అభ్యసించడంతో విద్యార్థుల్లో లాజికల్ థింకింగ్ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్, సీఈఓ బి.నాగరాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వైవీఆర్ ప్రసన్నకుమార్, మ్యాథ్స్ ఇన్‌చార్జ్ ఎం.వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు డి.మధుకర్, సీకే.రజని, కె.కనకయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రామగిరి(నల్లగొండ) : కార్యక్రమంలో మాట్లాడుతున్న పసుపుల మద్దిలేటి



కనగల్ : చిన్నమాధారం పాఠశాలలో డాక్టర్ పుల్లారావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



కట్టంగూర్ : రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

కట్టంగూర్ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో శనివారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణితంపై నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు బహుమతులు అందజేశారు.

కనగల్ : మండల పరిధిలోని చిన్నమాధారం ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం క్విజ్, వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నల్లగొండ కంటి వైద్యనిపుణుడు పుల్లారావు సొంత ఖర్చుతో బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ మాజీ చైర్మన్ రాయల కృష్ణ, పాఠశాల హెచ్‌ఎం విద్యాభార్గవి, కరుణాకర్, శ్రీనివాస్, రాణి, శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి : రైతాంగం అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మూసీ ప్రాజెక్టు నుంచి కుడికాల్వ ఆయకట్టు పరిధిలో యాసంగి పంటలకు శనివారం ఆయన నీటిని విడుదల చేసి మాట్లాడారు. ప్రతి ఎకరాకు సాగు నీరందించి రైతును రాజుగా చూడటమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతాంగానికి ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ, సన్న ధాన్యానికి రూ.500బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. కాల్వలకు వదిలిన నీటిని ఎగువన ఉన్న రైతాంగం నీటిని పొదుపుగా వాడుకుని చివరి ఆయకట్టు భూములకు చేరే విధంగా సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి, మూసీ ప్రాజెక్టు డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ మధు, మాజీ జెడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, రైతు ప్రతినిధులు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, ఎ.మహేందర్‌రెడ్డి, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, మండడి వెంకట్రాంరెడ్డి, పి.ఇందిర, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మూసీ ప్రాజెక్టు నుంచి కుడి కాల్వకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

దీక్షకు కేవీపీఎస్ మద్దతు

నల్లగొండ టౌన్ : నిరుపేదలకు భూమి, ఇండ్లు, విద్యా, వైద్యం, ఉపాధి కల్పించాలని కోరుతూ పట్టణంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తలారి రాంబాబు, శ్రీను చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు పలు ప్రజా సంఘాల నాయకులు శనివారం మద్దతు తెలిపారు. ఈ దీక్షలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, వెంకటేష్ నాయకులు ఉన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నల్లగొండ : పట్టణంలోని మేళ్లదుప్పలపల్లి రోడ్డు ప్రతీక్‌రెడ్డి కాలనీలో గల ఎల్‌సీఆర్‌సీ చర్చిలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, 8వవార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్జ రమేష్‌యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పాస్టర్ చరణ్‌కుమార్, సిస్టర్ పవిత్ర, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ఆనంద్‌రెడ్డి, జావేద్, లక్ష్మయ్య, స్వామి ఉన్నారు.

కేతేపల్లి : మండల కేంద్రంలోని డీపాల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ షాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏసు ప్రభువు మానవాళికి శాంతి, ప్రేమ సందేశాన్ని ఇచ్చాడని తెలిపారు. ఆయన జన్మ కారణభూతమైనదని, అందుకే యావత్ ప్రపంచం ఏసుక్రీస్తును దైవంగా కొలుస్తారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

చండూరు : మున్సిపల్ కేంద్రంలోని మరియానికేతన్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుధాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ బాలశౌరి, పిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నల్లగొండ : కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి



కేతేపల్లి : ఏసుక్రీస్తు జనన వృత్తాంత నాటికను ప్రదర్శిస్తున్న చిన్నారులు



చండూరు మరియానికేతన్ పాఠశాలలో..

విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కేతేపల్లి : నల్లగొండలో ఈనెల 28, 29, 30తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బి.మధు పిలుపునిచ్చారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను సంఘం ప్రతినిధులతో కలసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బి.శ్యామయ్య, నాయకులు వి.శ్రీనివాసులు, జి.శంకరయ్య, రామకృష్ణ, కె.సైదులు, లక్ష్మీనారాయణ, ఎస్‌కే.సైదులు, డి.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

మర్రిగూడ : నల్లగొండలో ఈనెల 28, 29, 30తేదీల్లో నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు నాగవరం శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి.సబితతో కలిసి ఆయన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కృష్ణయ్య, ఎస్.వెంకట్‌కుమార్, స్వప్న, బి.శ్రీనివాస్, ఎన్.వెంకటయ్య, శ్రీనివాస్, లింగస్వామి, విజయ, అనురాధ, కోమలి, ధోరతి, నాగమనీషా, భవాని పాల్గొన్నారు. అదేవిధంగా ఖుదాభక్షపల్లి జెడ్పీహైస్కూల్‌లో హెచ్‌ఎం జె.రామతులసీ, సంఘం జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్యలు మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో గోవర్ధన్, వెంకటేష్, ఉపేందర్, పద్మావతి, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : నల్లగొండలో ఈనెల 28నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో జరిగే 6వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం నాయకులతో కలిసి మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుట్ట రాములు, దేశపాక కృష్ణ, హెచ్‌ఎం బద్రీనారాయణ, కనకదుర్గ, ఎస్.రాజశేఖర్‌రెడ్డి, మంగ, సౌజన్య తదితరులు ఉన్నారు.

చండూరు(గట్టుప్పల్) : నల్లగొండ పట్టణంలో ఈనెల 28, 29, 30తేదీల్లో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని గట్టుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం జోగుల అమృతాదేవి, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు దాచేపల్లి రామకృష్ణ కోరారు. శనివారం పాఠశాలలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ బి.పురుషోత్తం రాజు, ఉపాధ్యాయులు కె.లింగస్వామి, జె.పార్వతమ్మ, కె.మంజులత, జ్యోతిబాల, అరుణ ఉన్నారు.

చండూరులో..

మండలంలోని పుల్లెంల జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లను మండల విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి, పుల్లెంల కాంప్లెక్స్ హెచ్‌ఎం సరస్వతి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్ రామలింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి పెండెం గంగాధర్, మండల కోశాధికారి రావిరాల రమేష్, మండల మహిళా కార్యదర్శి యశోద, మండల బాధ్యులు నరేష్, పగిళ్ల అనిల్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



కట్టంగూర్ : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

రైతులు చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

కట్టంగూర్ : రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యావర్ అన్నారు. శనివారం మండలంలోని అయిటిపాముల రైతు వేదికలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై రైతులకు ఆమె అవగాహన కల్పించారు. భూమిపై కోర్టు కేసులుంటే పేదవాడికి ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీస్ ద్వారా సేవలు పొందవచ్చన్నారు. తెల్ల కాగితాలపై అమ్మకాలు, కొనుగోలు చేయరాదని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శంభయ్య, బి.ప్రకాశ్‌రావు, ఓంకార్, ఏఓ గిరిప్రసాద్, రైతులు తదితరులు ఉన్నారు.



రైతు వేదికలో మాట్లాడుతున్న న్యాయ సేవా కమిటీ చైర్మన్, సివిల్ జడ్జి మంజుల

ఆక్రమణల నుంచి కాపురాల గుట్టను కాపాడాలి



శేఖర్‌రావును కలిసి సన్మానిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని కాపురాల గుట్ట అన్యమతస్తుల చేతిలో ఆక్రమణకు గురికాకుండా కేంద్రం దృష్టికి తీసుకెళ్లి కాపాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ నాయకుడు పేరాల శేఖర్‌కు, ఐక్యరాజ్య సమితి అకడమిక్ కౌన్సిల్ సభ్యుడు ఆదోని వెంకటరమణారావు, కో-ఆపరేట్ బ్యాంక్ మేనేజర్ ఉప్పల రవీందర్‌కుమార్‌ను శనివారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై పేరాల శేఖర్ స్పందించి గుట్టను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కమిటీకి సూచించినట్లు, అదే విధంగా పర్యాటక కేంద్రంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తనవంతు కృషి చేస్తానని వెంకటరమణరావు హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు దోనూరి వీరారెడ్డి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి తదితరులు ఉన్నారు

పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



చెక్కులు పంపిణీ చేస్తున్న నల్లగొండ మార్కెట్ చైర్మన్ రమేష్, డీసీసీబీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి

తిప్పర్తి : పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేద మహిళలకు, రైతులకు అండగా ఉంటుందన్నారు. అనంతరం డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డితో కలిసి ఆయన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వప్న, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, నాయకులు జాకటి మోష, కిన్నెర అంజి, లొడంగి వెంకన్న, అబ్దుల్‌రహీం, షేక్ లతీఫ్, గుండు శ్రీను, నలపరాజు శ్రీనివాస్, సోమరాజు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్

నకిరేకల్ : మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, బాబాసాహెబ్‌గూడెంలోని ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఇంటి నుంచి వివిధ రకాల వంటకాలను పాఠశాలకు తీసుకువచ్చి ప్రదర్శించారు. ఆయా పాఠశాలల్లో వరల్డ్ మెడిటేషన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ మేకల నాగయ్య, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కనుకుంట్ల నవీన్ రెడ్డి, శ్రీవాణి, విద్యా కమిటీ చైర్‌పర్సన్ ఎం.ఎస్తేర, ఉపాధ్యాయులు పారిజాత, గోవర్ధన్, ఆదిత్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎంఈఓ అంబటి అంజయ్య పాల్గొని ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలించి ఆయా పాఠశాలల విద్యార్థులకు, తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పండ్లు కూరగాయలలో ఉండే పోషకాలపై వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

కేతేపల్లి : విద్యార్థులు, ఎదిగే వయసులో ఉన్న పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వి.రాధాక్రిష్ణమాచార్యులు అన్నారు. ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆహారం-ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోషక పదార్థాలతో కూడిన ఆహారం, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగమణి, ఉపాధ్యాయులు నాగయ్య, సైదులు, గోవర్ధన్, సమీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎం బి.అంజయ్య పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు తల్లిదండ్రులు పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం తనసొంత ఖర్చులతో తయారు చేసిన రవ్వ లడ్డూలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లెంకలపల్లి వెంకటేశ్వర్లు, రత్నకుమారి, కమిటీ సభ్యులు పగిళ్ల లింగస్వామి, పోలగోని యాదయ్య, మానుపాటి గణేష్, మారమ్మ, వడ్డె వెంకటేష్, చెన్న కృష్ణయ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : చందంపల్లి పాఠశాలలో వివిధ వంటకాలతో విద్యార్థులు



కేతేపల్లి : కొత్తపేటలో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేస్తున్న ఉపాధ్యాయులు



మర్రిగూడ : విద్యార్థులకు రవ్వ లడ్డూలు అందజేస్తున్న హెచ్‌ఎం అంజయ్య

అక్రమంగా చెరువు మట్టి తరలింపు

నాంపల్లి : అనుమతులు లేకుండా చెరువు మట్టిని తరలిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మండలంలోని పెద్దాపురం గ్రామస్తులు శనివారం డిమాండ్ చేశారు. గ్రామంలోని చెరువులో ఓ కాంట్రాక్టర్ అక్రమంగా మట్టిని తరలిస్తున్నా సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని టిప్పర్లను గ్రామస్తులు అడ్డగించి ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు కింద వందల ఎకరాలకు సాగు చేస్తున్నారని, మట్టి తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఎర్రమట్టిని పోయాల్సి ఉండగా చెరువులోని నల్లమట్టిని పోసి రోడ్లను నాసిరకంగా వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు, తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలి

నల్లగొండ టౌన్ : పట్టణంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణ పరిధిలోని పద్మనగర్‌లో గల డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. డిసెంబర్ 23న నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సంతకాల సేకరణ చేసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంజి నాగరాజు, కొలను నిర్మల, రాపోలు యాదమ్మ, స్వరూప, సుజాత, ప్రభాకర్ ఉన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

కట్టంగూర్ : మండలంలోని మునుకుంట్ల గ్రామంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 188, 189, 190 బూత్‌ల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముడుసు శంకర్, మండల హరికృష్ణ, సుక్క నర్సింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, పాదూరి వెంకట్‌రెడ్డి, కోమటి భాస్కర్, నీలం నాగరాజు, బత్తిని నాగరాజు, పర్నె సంతోష్‌రెడ్డి, పెద్ది సతీష్, జలేంద్రాచారి ఉన్నారు.

ఏపీజీవీబీ.. తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

నాంపల్లి : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ (ఏపీజీవీబీ) జనవరి 1నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ)గా మారనున్నట్లు మండల బ్రాంచ్ మేనేజర్ మహలక్ష్మి తెలిపారు. శనివారం స్థానికంగా ఆమె మాట్లాడారు. బ్యాంకు విలీనం కారణంగా ఈ నెల 28నుంచి 31వరకు బ్యాంక్ సేవలు నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఖాతాదారులు ముందుగానే లావాదేవీలు చేసుకోవాలని సూచించారు.

కేతేపల్లి : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ 2025 జనవరి 1నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో విలీనం కానుందని కేతేపల్లి బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విలీనం సందర్భంగా ఈ నెల 28నుంచి 31వరకు సేవలు నిలిచిపోనున్నట్లు తెలిపారు.

చిట్యాల: ఏపీజీవీబీ జనవరి 1నుంచి టీజీవీబీగా మారనుండడంతో ఈ నెల 28నుంచి 31వరకు బ్యాంకు ఖాతాదారుల సేవలు నిలిపోతాయని చిట్యాల ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ అల్లాడా మేనేజర్ సుజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అయ్యప్ప మహా పడిపూజ



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం సతీమణి పుష్ప

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో గల ఉమామహేశ్వరస్వామి (శివాలయం) ఆలయంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు గినల రవి, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్త మండలి సమక్షంలో హైదరాబాద్‌కు చెందిన రమణ గురుస్వామి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పడిపూజలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, కాసం సత్యనారాయణ, అయ్యప్ప మాలధారులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, గురుస్వాములు రవి, యాదగిరి, జీనీ, సతీష్, రాకేష్, ఇంద్రారెడ్డి, సంతోష్ ఉన్నారు.

జాతాను విజయవంతం చేయాలి

కట్టంగూర్ : ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25న నల్లగొండలో నిర్వహించే బస్సు జాతా బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు చెరుకు జానకి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్లతో కలిసి ఆమె బస్సు జాతాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఆశావర్కర్లకు రూ.18వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి భూపతి రేణుక, సైదమ్మ, జ్యోతి, శైలజ, సంధ్య ఉన్నారు.